# Programme on
## “The Role of Youth in Nation Building & Corruption Free Society”
## Organized by NSS on 27.07.2016.



**Dr. P. Krishna Murthy, Principal addressing the gathering**



**Sri V. Seshagiri, NSS Unit Officer speaking on the programme**



**Sri M. Sreekanth Reddy, Founder of People against Corporation (PAC)**



**Sri Jampa Krishna Kishore, Janavignana Vedika, State Convenor speaking on the programme**



**Speech by Sri Krishnam Raju, Journalist**



**Invited talk by Sri. P. Vijaya Babu, State Information Commissioner (RTI), AP**





Students at the programme



Felicitation to Sri P. Vijaya Babu, State Information Commissioner (RTI), AP



Felicitation to Sri Krishnam Raju, Journalist



Felicitation to Sri M. Sreekanth Reddy, Founder of People against Corporation (PAC)



Felicitation to Sri Jampa Krishna Kishore, Janavignana Vedika, State Convenor



Vote of thanks by Sri T. David Johnson, Lecturer, Computer Sciences

# Paper Clippings

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న కమిషనర్ విజయబాబు

**వన్‌టౌన్, జులై 27 (కేఎన్ఎన్):** విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకున్నపుడే అవినీతి రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఏపి సమాచార హక్కు చట్టం కమీషనర్ పి. విజయబాబు చెప్పారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, పీపుల్ యాంటీ కరప్షన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో భారత నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై బుధవారం కళాశాలలో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయబాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువత మన దేశంలోనే ఉందన్నారు. అటువంటి యువత నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ తరుణంలో దేశాన్ని అవినీతి రహితంగా మార్చేందుకు నడుంబిగించాలన్నారు. అవినీతే దేశ ప్రజల తలరాతను మార్చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు కృష్ణంరాజు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కన్వీనర్ జంపా కృష్ణకిషోర్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీరాం రజిత్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి. శేషగిరిరావు పర్యవేక్షించారు. అధ్యాపకులు జాన్సన్ డేవిడ్ వందన సమర్పణ చేసారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 28 July 2016
epaper.prabhanews.com/c/12167351

ప్రజాశక్తి

## అవినీతి రహిత సమాజ స్థాపనకు శ్రమించాలి

సమాచార హక్కు చట్టం కమిషనర్ విజయబాబు



## ప్రశ్నించడమే అభివృద్ధికి పునాది

**సమాచార హక్కు చట్టం కమిషనర్ విజయబాబు**

**వన్‌టౌన్ :** విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించుకున్నప్పుడే వారి అభివృద్ధికి పునాదులేర్పడతాయని ఏపీ సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.విజయబాబు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, పీపుల్ యాంటీ కరప్షన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'భారత నిర్మాణంలో యువత పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. విజయబాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత భారతదేశంలోనే ఉన్నారన్నారు. యువత దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించే సమయం అసన్నమైందన్నారు. అవినీతి భారతదేశాన్ని అవినీతి రహిత సమాజంగా తీర్చిదిద్దటానికి యువత నడుం కట్టాలన్నారు. మతం, కులం పేర్లతో ప్రజల మధ్య ఐక్యత వీడుతుందన్నారు. యువత వీటిపై ఆలోచన చేయాలన్నారు. ఆలోచన పరులుగా ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించుకొని ముందుకు సాగినప్పుడే అద్భుతమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించగలమన్నారు. కేబీఎన్ కళాశాల వంటి విద్యాసంస్థలు విద్యార్థులను చక్కని మార్గంలో ముందుకు తీసుకెళ్తున్నాయని వివరించారు.



మాట్లాడుతున్న కమిషనర్ విజయబాబు

**బాధ్యతలను విస్మరిస్తోన్న యువత**

దేశంలో యువత తన బాధ్యతలను పూర్తిగా విస్మరిస్తుందని పీపుల్ యాంటీ కరప్షన్ సంస్థ నిర్వాహకుడు ఎం.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. 'అవినీతి రహిత సమాజం' అంశంపై ఆయన మాట్లాడుతూ యువత నిద్రావస్థలో ఉండబట్టే అవినీతి హెచ్చురిల్లుతుందన్నారు. యువత ప్రశ్నించటం, ఆలోచించటం చేసినప్పుడే సమాజ పురోభివృద్ధి ప్రారంభమవుతుందన్నారు. ఆ దిశగా యువత అడుగులు వేయటానికి సమాచార హక్కు చట్టం బాసటగా నిలుస్తుందన్నారు. సభలో పాత్రికేయుడు కృష్ణంరాజు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కన్వీనర్ జంపా కృష్ణకిషోర్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శేషగిరిరావు నిర్వహించారు. అధ్యాపకులు జాన్సన్‌డేవిడ్ వందన సమర్పణ చేశారు.

సాక్షి Thu, 28 July 2016
epaper.sakshi.com/c/12167188